01ATP28_01ATP28.qxd 28-01-2023 PM 10:34 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 29 జనవరి 2023 పేజీలు : 04

చంద్రబాబు కావాలో.. జగన్ కావాలో తేల్చుకోండి

- మాయలు చేయడం.. దత్తత మాటలు మాకు రావు
- నేను ఎంపిగా ఉండగానే రాజీవ్ కాలనీ బ్రిడ్జి మంజూరు
- ఐదేళ్ల టీడీపీ పాలనతో పిల్లర్లకే పరిమితమైన పరిస్థితి
- వైసీపీ వచ్చాకే అదనపు నిధులు తెచ్చి పూర్తి చేశాం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- జగనన్న వారధి, సిసి రోడ్డు, డ్రైనేజీల ప్రారంభం

జగనన్న వారధి, సిసి రోడ్డు, డ్రైనేజీల ప్రారంభిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

గత ప్రజా ప్రతినిధుల మాదిరి మేం మాయమాటలు చెప్పేవాళ్లు కాదు. దత్తత తీసుకుంటామని చెప్పేవాళ్లమూ కాదు. చేయగలిగితేనే చెబుతాం.. చెప్పక తప్పకుంటే చేస్తాం.. రాజీవ్ కాలనీలో ఎన్నికల ముందు మేం వస్తే బ్రిడ్జి లేక పడుతున్న అవస్థలు మా దృష్టికి తెచ్చారు. ఒక అవకాశ: ఇస్తే సమస్య పరిష్కరిస్తామని చెప్పాం. చెప్పిన విధంగానే ఈ రోజు జగన్న వారధి (రాజీవ్ కాలనీ బ్రిడ్జి) పూర్తి చేశామని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాజీవ్ కాలనీలో రూ.3.36 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి (జగనన్న వారధి)తోపాటు రూ.2.35 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలను శనివారం ప్రారంభించారు. అనంతరం సర్పంచు ఆశాబీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయాక 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ సంక్షేమం, అభివృద్ధి చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. రాజీవ్ కాలనీలో చాలా మంది పేదలు నివశిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే 400 మందికి పైగా పేదలకు పట్టాలు అందించామని తెలిపారు. ఒక్క రాజీవ్ కాలనీ పంచాయితీలోనే రూ.15.69 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేశామన్నారు.

నేను ఎంపిగా ఉండగానే బ్రిడ్జి మంజూరు

ప్రధాన మంత్రి గ్రామీన సడక్ యోజన కింద 2010లోనే రాజీవ్ కాలనీ బ్రిడ్జి మంజూరైందని, అప్పుడు తాను ఎంపిగా ఉన్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. పనులు ప్రారంభం కాకముందే సమక్యాంధ్ర ఉద్యమం, ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగాయన్నారు. అనంతరం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, అప్పట్లో ప్రజా ప్రతి నిధులు రూ.1.56 కోట్లకు రివైజ్డ్ ఎస్టిమేట్లు వేసుకున్నా రన్నారు. 2015 నుంచి 2019 వరకు రాజీవ్ కాలనీ బ్రిడ్జిని పిల్లర్లకు పరిమితం చేసి మొండిగా వదిలేశారని తెలి పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రూ.3.36 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో బ్రిడ్జిని పూర్తి చేశామని, ఆ జగనన్న వారధినే ఇప్పుడు ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటికే అనంతపురం నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీల్లో రూ.80కోట్లతో పనులు చేపట్టామని, నగరంలో రూ.1100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

మీ రుణం తీర్చుకుంటున్నాం.. :

ఎన్నికల సమయంలో తమకు ఓట్లు వేసి గెలిపించి నందుకు ప్రజల రుణాన్ని తాము తీర్చుకుంటున్నామని ఎంపి రంగయ్య తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండగా ఏం చేసింది..? వైసీపీ ఇప్పుడు ఏం చేస్తోంది..? అని మాత్రమే ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు చంద్రకుమార్, ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసి సంధ్య, వైసీపీ అనంతపురం నగర అధ్యక్షులుచింతా సోమశేఖర్‌రెడ్డి, వక్ స్బోర్డు అనంతపురం జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆణిముత్యాల ఖిల్లా ఉమ్మడి అనంత

- వైభవంగా అనంత ఆణిముత్యాల పురస్కార ప్రధానోత్సవం

మాట్లాడుతున్న సినీ నటుడు బాబుమోహన్

పురస్కారాన్ని అందుకుంటున్న వాణికోల

పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ఆణిముత్యాల ఖిల్లా అని పలువురు వక్తలు అభివర్ణించారు. వివిధ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మేధావులను అనంత ఆణిముత్యాల పేరుతో పురాస్కారాలు అందించే కార్యక్రమం సాహితీ గగన్ మహల్‌ట్రస్టు ఆధ్వర్యంలో లాయర్ ప్రతాప్‌రెడ్డి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి బాబా విన్సెంట్ ఫెర్రర్ వంటి వారితోపాటు ప్రపంచ దేశాల్లో ఇతర రంగాల్లో ఉన్నత పదవుల్లోఎందరో ప్రముఖులు ఉన్నారన్నారు. సాహితీ గగన్ మహల్ ట్రస్టు పేరున వారిని గుర్తించి పురస్కారాలు అందించడం గొప్పదనం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే కరువు కాటకాలు, ఫ్యాక్షనే కాదు, మంచి మనసున్న మనుషులు, మేధావులకు నిలయమన్నారు. వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన వారు ఉన్నారన్నారు. ఈ విషయాన్ని బయటి ప్రపంచానికి కూడా తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పెనుకొండకు చెందిన ప్రతాప్‌రెడ్డి సాహితీ గగన్ మహల్ పేరుతో ఓ ట్రస్టును స్థాపించి మూడేళ్లకో మారు దేశ విదేశాల్లో ఉన్న ఉమ్మడి జిల్లాకు చెందిన వారిని గుర్తించి వారికి అనంత ఆణిముత్యాలు పేరుతో పురస్కారాలు అందించడం ఆయన గొప్పతనం అన్నారు. 2021లో కోవిడ్ వల్ల వాయిదా వేసి నేడు ఈ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ జిల్లాలో పుట్టిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత పదవుల్లో ఉన్నారు. అనంత ఆణిముత్యాల కార్యక్రమం ద్వారా అలాంటి వారి చరిత్రను తెలుసుకునే అవకాశం మనందరికీ లభించడం అదృష్టమన్నారు. ఈ ఏడాది 23 మందికి అనంత ఆణిముత్యాల పురస్కారాలు ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు.

పురస్కారం అందుకున్న వారు.. :

జస్టిస్‌ప్రవీణ్‌కుమార్, వాణికోల, వైవికె మోహన్, డా.ప్రసాద్ కైపా, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బ్రిగేడియర్ డా.ఆర్ఎస్.మూర్తి, మాజీ హెచ్ఓడి రేడియాలజీ, డా.శ్రీకాంతం ప్రముఖ సంగీత విద్వాంసుడు బ్రదీనారాయణమూర్తి డైరెక్టర్ ఆఫ్ఇస్రో, ఐపిఆర్‌సి నాయక్, ఐఆర్ఎస్ మఠం వెంకటరావు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలే హరిలాల్ జీఆర్ రాధిక, ఏకే ఖాన్, విశాల ఫెర్రర్, నారాయణస్వామి, జింక రంగా జనార్ధన్, రాళ్ల అనంతయ్య, రాహుల్, రామకృష్ణ, ప్రియాంక, సి.ప్రభాకర్‌రెడ్డి, కళాసాగర్, విజయ్‌కుమార్, ఖండే చిన్న, అంజనమ్మ, ఏలిక రాధిక, నాగరాజులు పురస్కారాలు అందుకున్నారు.

పురస్కారాన్ని అందుకున్న జస్టిస్ ప్రవీణ్‌కుమార్

పురస్కారం అందుకుంటున్న మఠం వెంకటరావు

అవార్డు అందుకుంటున్న ఏకె ఖాన్

అవార్డు అందుకుంటున్న ప్రసాద్ కైప

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నాం

కేంద్ర బృందం సభ్యులతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందిస్తున్నామని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వివరించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఎన్ఎల్ఎం బృందం సభ్యులైన ప్రదీప్‌కుమార్ ఫైర్రే, సంతోష్‌కుమార్ ప్రదాస్, ఉమ్మడి జిల్లాల జడ్పి డిప్యూటీ సిఇఓ సూర్యనారాయణ, శ్రీసత్యసాయి జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు 3.65 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు అందించామని, 146.40 కోట్ల వేతనాలు చెల్లించామన్నారు. ఐదు వేల కుటుంబాల వారు వందరోజులపని దినాలు పూర్తి చేశారన్నారు. జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్న అమృత్ సరోవర్, వాటర్ షెడ్, వైఎస్ఆర్ జళకళ పథకాలపై ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామాంజినేయులు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ అధికారి నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా ఈ బృందం సభ్యులు శనివారం చిలమత్తూరు బ్లాక్‌లో దోమగడ్డను క్షేత్రస్థాయిలో పరిశీలించగా, ఆదివారం ఎన్‌పికుంటలోని మరకమద్దినేని గ్రామ పంచాయతీలో ఉదయం సమయంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంజిఎస్‌వై, పిఎంకెఎస్‌వై, పిఎంఎవై-జి, ఎన్ఆర్ఎల్ఎం, ఎన్ఎస్ఎపి, ఎస్‌విఎఎంఐటివిఎ తదితర పథకాల అమలు తీరు, నేరుగా లబ్ధిదారులతో కలసి ముచ్చటించున్నట్లు కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అధ్యయన సమావేశం

- ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఏకసభ్య కమిషన్ నేతలు

మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఎఎస్ శామ్యూల్ ఆనంద్, హాజరైన బోయ వాల్మీకి గిరిజన నాయకులు

పెనుకొండ, జనవరి 28 ప్రభాతవార్త

పెనుకొండలోని సబ్ కలెక్టర్‌కార్యాలయంలో భువన విజయం సమావేశ మందిరంలో బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఐ.ఆనంద్‌శామ్యూల్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ శనివారం సమావేశం నిర్వహించింది. సంబంధిత వర్గాల ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్‌పర్సన్ ఆనంద్ శామ్యూల్ కుమార్, కలెక్టర్ బసంత్‌కుమార్‌లు సంబంధిత వర్గాల అభిప్రాయాలు, ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ సందర్భంగా బోయ, వాల్మీకి సంఘాల నేతలు, గిరిజన సంఘాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరై వారి అభిప్రాయాలు తెలియజేశారు. బిసి (ఏ) జాబితాలో ఉండటం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడుతున్నామని బోయలు ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ ఏర్పాటుపై బోయ, వాల్మీకి సంఘాల నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్టీ సంఘాల నేతలు మాట్లాడుతూ.. నేటికీ మా సామాజిక వర్గం ప్రజలు అడవుల్లో నివాసముంటున్నారన్నారు. ఎస్టీల జీవనం ఇప్పటికీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, సబ్ క లెక్టర్ కార్తిక్, వాల్మీకి సంఘాల ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, సంబంధిత వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బోయ ఈశ్వరయ్య, హరిలాల్ నాయక్

తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ త్వరలోనే ప్రారంభం

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

- ఇందు కోసం మా కుటుంబ సభ్యులంతా బాధ్యతగా తీసుకుని శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

వివరాలు 3లో...

విద్యతోనే ఉజ్వల భవిత

ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తేనే ఉద్యోగం
ఏ అవకాశాన్నీ యువత వదులుకోరాదు
వార్త ఇంటర్వ్యూలో రాష్ట్ర పన్నుల శాఖ జేసీ జంగం నీరజ

ఉత్తమ అవార్డు అందుకుంటున్న జేసీ జంగం నీరజ

అనంతపురం న్యూటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

సమాజంలో గౌరవంగా బతకాలన్నా.. పేదలకు చేతనైన మేర సేవ చేయాలన్నా విద్యతోనే సాధ్యం. బాగా చదువుకున్నపుడే ఉజ్వల భవిష్యత్తుకు బాట పడుతుంది. మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయవచ్చు. ఆత్మవిశ్వాసంతో ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తే అనుకున్నది సాధించవచ్చని అనంతపురం రాష్ట్ర పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ (జేసీ) జంగం నీరజ తెలిపారు. ఆమె ప్రభాత వార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు పంచుకున్నారు. ఆమె మాటల్లోనే..

వివరాలు 4లో...

సీమకు ద్రోహం చేసిన వారిని

రాయలసీమ పొలిమేర్ల దాకా తరిమి కొట్టండి

- ధ్వజమెత్తిన మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి

కదిరి, జనవరి 28 ప్రభాతవార్త

రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రులను సీమ పొరిమేర్ల దాకా తరిమి కొట్టాలని మాజీ రాజ్య సభ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ మీడియా చైర్మన్ జాతీయ కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కులు మూడు ప్రధాన పార్టీలు టిడిపి, వైకాపా, బిజెపిలకు ఏ మాత్రం లేదన్నారు. రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహువు, కేతువులుగా ఉన్నాయని వారు విమర్శించారు. వీరి పాలన రాయలసీమకు నవరత్నాలు మాట దేవుడెరుగు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదన్నారు. రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు చేయలేదన్నారు. కడప జిల్లాలో సైల్ ఆధ్వర్యంలో ఉక్కుకర్మాగారం ఏర్పాటు చేయలేదన్నారు. దుగరాజు పట్నం ఓడరేవు ఊసే లేదని ఆరోపించారు. శ్రీకాళహస్తి దగ్గర కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్ పరికరాల కర్మాగారం మూత పడిందన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2007, 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి పనులు ప్రారంభించిన కడప, రాయచోటి, మదనపల్లి, బెంగుళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైల్వే పనులు నిలిచిపోయాయన్నారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన దుష్ట చతుష్టయ పార్టీలను ప్రజలు మెడలు వంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కదిరి అసెంబ్లీ ఇన్‌చార్జ్ షానవాజ్, బిసి సెల్ నాగభూషణం, ఇనాయతుల్లాఖాన్, అష్రాఫ్, నాగేంద్ర, పవన్, అబ్దుల్ బేగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి ఎంపిడీఓ వెంకట్‌నాయుడు

విధ్యార్థులకు బోజనం వడ్డిస్తున్న ఎంపిడీఓ

బ్రహ్మన ముద్రం జనవరి 28 ప్రభాత వార్త, : విధ్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అన్నారు. మండలం లోని తిప్పయ్యదోడ్డి పాఠశాలను ఎంపిడీఓ అకస్మిక తనికిచేసి విధ్యార్థులకు అందిస్తున్న జగన్న గోరుముద్దను పరిశీలించి విధ్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విధ్యార్థులను భోజనం సరిగా పెడుతున్నారాఅని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం బ్రహ్మసముద్రం సచివాలయంను తనికీచేసి రికారు ్డలు పరిశీలించారు ప్రతిరోజు 10 గంటలలోపే బయోమెట్రిక్ వేయాలని సూచించారు

ఘనంగా మాల్యం గ్రామంలో శ్రీ సుంకలమ్మ రథోత్సవ వేడుకలు

శ్రీ సుంకలమ్మ అమ్మోరు రథోత్సవం

కణేకల్లు, జనవరి 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని మాల్యం గ్రామంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ సుంకలమ్మ అమ్మోరు దేవాయం నందు శనివారం 11వ ఏడాది రథోత్సవ వేడుకల్లో బ్రహ్మయ్య గౌడ్, అశోక్‌గౌడ్, మహేష్‌గౌడ్, గౌడ అంపన్న గౌడ్ గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సుంకలమ్మ అమ్మోరుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలతోపాటు కుంకుమార్చన, మహా మంగళహారతి వంటి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సుంకులమ్మ అమ్మోరు దేవతా ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై ఉంచి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరింపజేసి గ్రామ పూర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సుంకలమ్మ రథోత్సవ వేడుకలకు రాయదుర్గం, కణేకల్లు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచే కాకుండా ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సుంకలమ్మ అమ్మోరును దర్శించుకుని పండ్లు, పూలు పూజా నైవేద్యం, కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాల్యం గ్రామం భక్త జన సంద్రంగా మారింది. మాల్యం గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

అక్రమ మద్యం ధ్వంసం చేసిన పోలీసులు

మద్యం పాకెట్లను ధ్వంసం చేస్తున్న దృశ్యం

శెట్టూరు, జనవరి 28 ప్రభాతవార్త : శెట్టూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన 77,700 రూపాయల విలువగల 2220 హ్యావర్డ్స్ చీర్స్ విస్కీ 90 ఎంఎల్ కర్ణాటక మద్యం పాకెట్లను ధ్వంసం చేశారు. శనివారం శెట్టూరు శివారులోగల పాత థియేటర్ వెనుక బాగానగల ఖాళీ ప్రదేశంలో ఎస్పీ ఆదేశాల మేరకు కంబదూరు సెల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, శెట్టూరు పోలీస్‌స్టేషన్ సెబ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కలిసి ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేసినట్లు తెలియజేశారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, జనవరి 28 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కెజిబివి పాఠశాలల విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ. రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్య వివాహాలు, దిశ యాప్, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ , జాతీయ భద్రత రూల్స్, డయల్ 100 లాంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెల్ ఆఫీసర్ మంజుళ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేగం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రథసప్తమి సందర్భంగా పలు కార్యక్రమాలు

స్వామివారిని అలంకరించిన దృశ్యం,వాహనంపై దర్శనమిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త : శ్రీ లక్ష్మివేంకటేశ్వరస్వామి దేవాలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహనం, 9 గంటలకు పెద్ద శేష వాహనం, 11 గంటలకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు హనుమద్ వాహనం, 2 గంటలకు శ్రీవారి ఉత్సవ మూర్తులకు చక్రస్నానం, 3 గంటలకు సింహవాహనం, 5 గంటలకు సర్వభూపాల వాహనం, 8:30 గంటలకు చంద్రప్రభ వాహనం తదతర కార్యక్రమాలు నిర్వహంచడం జరిగింది. అదే విధంగా 29న ఉదయం 10:30 గంటల నుంచి 12 గంటల వరకు దేవాలయంలో పుష్పయాగం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

కరణం చిక్కప్ప పాఠశాలలో నిరుపయోగంగా వాటర్‌ప్లాంట్

నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్

కళ్యాణదుర ం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధిని చేపట్టింది. కార్పోరేట్ విద్యను తలదన్నేలా సౌకర్యాలు కల్పించారు. అయితే కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక కరణం చిక్కప్ప పాఠశాలలో లక్షలు వెచ్చించి నాడునేడు పథకంకింద అభివృద్ధి చేసినా కూడా విద్యార్థుల దాహార్తిని తీర్చలేక పోతోంది. పూర్తిగా దుమ్ముపట్టి మూలన పడిన వాటర్‌ప్లాంట్ సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని విద్యార్థుల దాహార్తిని తీర్చాలని కోరుకుంటున్నారు.

ఎంఎల్‌సి ఇక్బాల్‌కు పితృవియోగం

గౌస్‌సాహెబ్ (ఫైల్‌ఫోటో)

హిందూపురం, జనవరి 28 ప్రభాతవార్త : ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ తండ్రి షేక్‌గౌస్‌సాహెబ్ (94) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. గత కొన్ని నెలలుగా గౌస్‌సాహెబ్ అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్, హైదరాబాద్‌లో చికిత్స పొందారు. గౌస్‌సాహెబ్‌కు నలుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. వీరిలో ఎంఎల్‌సి ఇక్బాల్ పెద్దకుమారుడు. గౌస్‌సాహెబ్ మృతి పట్ల హిందూపురం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఎంఎల్‌సి ఇక్బాల్ మోడల్‌కాలనీలో గడగపడప కార్యక్రమంలో వున్న సమయంలో ఆయన తండ్రి మరణవార్త తెలిసింది.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాసనాలు చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త : యోగాతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వివేకానందయోగా ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు బద్రినాథ్ అన్నారు. శనివారం రథసప్తమిని పురస్కరించుకుని పట్టణంలోని వాసవి విన్నర్స్ పాఠశాలలో సూర్యనమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల రోగాలనుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. విద్యార్థులు యోగా విశిష్టత గురించి తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బైసాని రాంప్రసాద్, శంకరప్ప, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వరిగి, జనవరి 28 ప్రభాతవార్త : మండలంలోని చెర్లోపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అశ్వత్థప్ప (26) అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. సోమందేపల్లి మండలం చల్లాపల్లికి చెందిన అంజనప్ప కుమారుడు అశ్వత్థప్పకు పరిగి మండలం మోదా గ్రామంలో ఏడాది క్రితం వివాహమైంది. శనివారం అశ్వత్థప్ప అత్తగారి ఇంటికి వచ్చాడు. అక్కడి నుండి మరో ఇద్దరితో కలిసి గొరిబిదనూరు వైపు మోటర్‌సైకిల్‌లో వెళుతుండగా చెర్లోపల్లి వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అశ్వత్థప్ప అక్కడికక్కడే మృతి చెందగా గాయపడిన మరో ఇద్దరిని చికిత్స నిమిత్తం హిందూపురం తరలించారు.

కమీషనర్‌కు కౌన్సిలర్ల సన్మానం


కమీషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావును శనివారం టిడిపి కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా కమీషనర్ అవార్డు అందుకోవడం పట్ల టిడిపి కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధికి కమీషనర్ సేవలు అభినందనీయమని ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం కమీషనర్ చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఇ రమేష్, దుర్గానవీన్, సతీష్, మహాలక్ష్మీ, భారతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

తారకత్న ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు

టెంకాయలు కొడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, జనవరి 28 ప్రభాతవార్త : సినీనటుడు నందమూరి తారకరత్న ఆరోగ్యం మెరుగుపడాలని హిందూపురం టిడిపి నాయకులు శనివారం సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో 101 టెంకాయలుకొట్టి పూజలు నిర్వహించారు. తారకరత్న సంపూర్ణ ఆరోగ్యవంతునిగా తిరిగి యువగళంపాదయాత్రలో పాల్గొనాని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తారకరత్న ఆరోగ్యం మెరుగుపడాలని ఎన్‌బికె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పూజలు

టెంకాయలు కొడుతున్న ఎన్‌బికె ఫ్యాన్స్

చిలమత్తూరు, జనవరి 28 ప్రభాత వార్త : యువగళం పాదయాత్రలో అస్వస్థతకు గురై బెంగుళూరులో చికిత్స పొందుతున్న తారకరత్న ఆరోగ్యం మెరుగుపడాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలమేరకు చిలమత్తూరు ఎన్‌బికెఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిలమత్తూరులో బిసి కాలనీలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం 101టెంకాయలుకొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు,ఎన్‌బికె ఫ్యాన్స్, పాల్గొన్నారు.

సమాచార హక్కు కార్యకర్తల సంఘం జిల్లా కన్వీనర్‌గా నరసింహమూర్తి

నరసింహమూర్తి

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త లేపాక్షి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన ఎం.నరసింహమూర్తిని సమాచార హక్కు కార్యకర్తల సంఘం వ్యవస్థాపకులు ముత్తు శనివారం సత్యసాయి జిల్లా కన్వీనర్‌గా అధికారిక ంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కార్యకర్తలను ఒక వేదికపై తీసుకొచ్చి సమాచార హక్కు చట్టం గ్రామ స్థాయిలో ప్రచారం చేయడానికి సంస్థ తరుపున తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలో చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం సమాచారం సేకరించి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సమాచార హక్కు కార్యకర్తల సంఘం శ్రీసత్యసాయి జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన సంస్థ వ్యవస్థాపకులు ముత్తుకి, సహకరించిన రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞలు తెలియచేశారు.

మా పాఠశాల ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దు

-నాయనపల్లి గ్రామ ప్రజల డిమాండ్

ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న నాయనపల్లి గ్రామస్తులు

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త : మండలంలోని నాయనపల్లి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులను మరొక పాఠశాలకు బదిలీ చేయవద్దని నాయనపల్లి గ్రామ ప్రజలు ఎంపిడిఒ నరసింహా నాయుడుకు శనివారం వినతిపత్రం అందచేశారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్యామలమ్మ, సర్పంచు రత్నమ్మల ఆధ్వర్యంలో పలువురు గ్రామ ప్రజలు ఎంపిడిఒకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయనపల్లి పాఠశాలలో మోడల్ పాఠశాలగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు విశేష కృషి చేశారన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ విధంగా పాఠశాల అభివృద్ధి జరుగుతున్న సమయంలో వున్న ఉపాధ్యాయులను బదిలీ చేయడం వల్ల పాఠశాల అభివృద్ధికి నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నాయనపల్లి నుండి ఇతర పాఠశాలలకు బదిలీ చేసిన ఉపాధ్యాయులను తిరిగి నాయనపల్లికి పంపాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయ బదిలీలను చేపట్టేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విషయంపై కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో బదిలీలు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో వర్క్ అడ్జస్ట్మెంట్ కింద మూడు నుండి 8వ తరగతి వరకు అన్ని తరగతులు కలిపి 98 మంది విద్యార్థులు వుంటే సబ్జెక్ట్ టీచర్లను వర్క్ అడ్జస్ట్మెంట్ కింద పంపాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో నాయనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, గణితం ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లను తిలక్‌నగర్ పాఠశాలకు సోషియల్ అసిస్టెంట్లు పులమతి ఉన్నత పాఠశాలకు విద్యాశాఖ అధికారులు పంపడం జరిగింది. అదేవిధంగా తిలక్‌నగర్ నుండి తెలుగు ఉపాధ్యాయుడిని వడ్డిపల్లి నుండి మరో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయున్ని నాయనపల్లి పాఠశాలకు పంపడం జరిగింది. ప్రస్తుతం నాయనపల్లి పాఠశాలలో 1 నుండి 7వతరగతి వరకు 92 మంది 3 నుండి 7వతరగతి వరకు 70 మంది విద్యార్థులు వున్నారు. ప్రస్తుతం నాయనపల్లి పాఠశాల నుండి నలుగురిని ఇతర పాఠశాలలకు పంపి కేవలం ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే నాయనపల్లి పాఠశాలకు పంపడం జరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తమ పాఠశాల నుండి ఇతర పాఠశాలలకు బదిలీపై పంపిన ఉపాధ్యాయులను నాయనపల్లి పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఎంపిడిఒను కోరారు.

ఘనంగా సిరివారంలో శ్రీకోడిరంగనాథస్వామి టీపోత్సవం

జ్యోతులు మోస్తున్న మహిళలు

లేపాక్షి, జనవరి 28 ప్రభాతవార్త : మండలంలోని సిరివారం గ్రామంలోని శ్రీకోడి రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలో మహిళలు ఉపవాన దీక్షలో

కోడి రంగనాథస్వామి కళ్యాణోత్సవం

జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోడి రంగనాథస్వామికి ఉదయం ఆలయ అర్చకులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన జ్యోతులను ఉపవాసదీక్షతో గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి కోడి రంగనాథస్వామికి అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో కలశస్థాపన పూజ కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి హోమాన్ని నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి కళా యణోత్సవ కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్యన కన్నులపండువగా జరిగింది. కళ్యాణోత్సవం అనంతరం ఆలయంలో ప్రాకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

బొమ్మనహాళ్, జనవరి 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బొమ్మనహాళ్ గ్రామంలో నివాసం గల లింగాయత్ భగన్‌గౌడ్ (30) శుక్రవారం గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తమై బళ్లారి నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం 6గంటలకు మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభయలు తెలిపారు. భార్య బాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జమేదార్ సురేస్ తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మృతుడు గత రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి బాధపడుతుండగా దానికి తోడు ఒక కిడ్నీ బలహీనంగాఉందని తెలుసుకుని మనస్థాపానికి గురై గడ్డి మందు సేవించాడని ఫిర్యాదులో పొందు పర్చినట్లు వారు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు.

ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్‌కు ఘనసన్మానం

తహశీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 28 ప్రభాతవార్త 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా విధి నిర్వహణలో ప్రజలకు మంచి సేవలు అందించినందుకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవాఅవార్డును అందుకున్న తహశీల్దార్ రంగనాయకులును శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజానాగేనాయక్, ఎంపిపి ప్రమీలమూర్తి, సర్పంచు అశ్వర్థరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, వార్డు సభ్యులు రంగారెడ్డి, అతావుల్లా, నబీరసూల్, పీర్‌మహమ్మద్, మసూద్‌వలి, ఎస్సి, ఎస్టి సంఘాల జిల్లా నాయకులు బాబు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మివేంకటేశ్వర బ్రహ్మరతోత్సవాల్లో అపశృతి

- వ్యక్తి తాడు తెగి చెయ్యి విరిగిన వైనం
- మెరుగైన వైద్యచికిత్సకు ఆసుపత్రికి తరలింపు
- పాలకుల నిర్లక్ష్యంతోనే ఘటన

తాడు తెగడంతో ప్రమాదానికి గురైన వ్యక్తి సజ్జల చంద్ర

ఉట్లమాను పరుశ నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, జనవరి 28 ప్రభాతవార్త : ఈ నెల 22 నుంచి 28 వరకు బ్రహ్మోత్సవాలు ముగింపులో అపస్మృతి చోటు చేసుకుంది. ఈక్రమంలోనే శనివారం ఉన్నత పాఠశాలలో ధ్వజారోహణ కార్యక్రమం 5 గంటలకు చేపట్టారు. తద్వారా ఈ కార్యక్రమం ముగింపు దశలో సజ్జలచంద్ర ఉట్లమా ను నిర్వహకుడు కిందికి తాడు సాయంతో దిగివస్తుండగా సగంలో పాతతా డు తెగి కింద పడ్డాడు. దీంతో ఆ వ్యక్తికి ఎడమ చేయి విరిగినట్లు తెలిసింది. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి మెరుగైన వైద్య చికిత్స కోసం కళ్యాణదుర్గం ఆసుపత్రికి గ్రామ సర్పంచు రామ్మూర్తి, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, వార్డు సభ్యులు చీర్ల మంజునాథ, వైసీపీ నాయకుడు పెద్ద ఓబులేసు తరలించినట్లు సమాచారం. చికిత్స అనంతరం ఆ వ్యక్తికి ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యంతోనే ఈ అపస్మృతి జరిగిందని ఉట్ల పరుసను వీక్షించడానికి విచ్చేసిన సర్వజనులు బహిరంగంగానే చెబుతున్నారు. శుక్రవారం పాఠశాలలో ఉట్లమానును నిల్వ ఉంచే దశలోనే మాను కిందపడగా పెను ప్రమాదం తప్పడంతో గ్రామస్తులు ఊపిరి పీలుచకున్నారు. ఆలయ కమిటీ నిర్వహకులు ఈ కార్యక్రమానికి ముందుగా తాడును పరిశీలిచగా నాణ్యయంగా ఉన్నదని ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి, గ్రామ సర్పంచు, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఘటన దురదృష్ట వశాత్తు జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా ముందస్తుగానే రెండు తాడులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త, గ్రామ సర్పంచు తెలిపారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి

-కమీషనర్‌ను కోరిన వైసిపి కౌన్సిలర్

కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, జనవరి 28 ప్రభాతవార్త : పట్టణంలోని ముక్కిడిపేటలో నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రజాప్రతినిధి చేపట్టిన నిర్మాణం పనులపై వెంటనే చర్యలు తీసుకోవాలని 29వవార్డు అధికారపార్టీ కౌన్సిలర్ రోషన్ శనివారం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ విషయంపై ఇప్పటికే వివాదం కోర్టులో నడుస్తోందని అభ్యంతరాలు వున్నప్పటికి నిర్మాణాలు చేపట్టడం కోర్టు దిక్కారం కిందకు వస్తుందని ఆయన కమీషనర్‌కు వివరించారు.

సప్తగిరుల సన్నిధిలో రీతిన.... శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైధికంగా రథసప్తమి వేడుకలు.....

వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకల నిర్వహణ దృశ్యములు.

గుంతకల్లు, జనవరి 28 ప్రభాతవార్త మాఘశుద్ధ సప్తమి శ్రీ ఆదిసూర్య నారాయణస్వామివారి జన్మదినంను పురస్కరించుకుని పవిత్ర రథసప్తమిగా తిరుమల సప్తగిరులపై భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలసిన కలియుగ వైకుంఠవాసుడు శ్రీమలయప్పస్వామివారి దివ్యసన్నిధిలో జరుగు రీతిన పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో వైధిక సాంప్రదాయ పద్ధతిని రథసప్తమి వేడుకలు కన్నులపండువగా సాగింది. శనివారం దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం నేతృత్వంలో ఆది సూర్యనారాయణునికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి ఆదిత్యహృదయము, శ్రీసూర్యనారాయణ హోమములను, గోపూజ తదితర పూజలను వైధికంగా చేపట్టారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా శ్రీ మలయప్పస్వామి సహిత శ్రీదేవి, భూదేవి ఉత్సవమూర్తులను శ్రీసూర య్రభ వాహనము,పెద్ద శేషవాహనము, గరుడవాహనము, హనుమాన్ వాహనము,గజవాహనములపై ప్రత్యేకతగా విశేష అలంకరణలతో ఆలయ ప్రాకారోత్సవము కార్యక్రమాలను చేపట్టారు. ఈక్రమంలోనే భక్తాదులు సాంప్రదాయపద్ధతిన చిక్కుడుకాయల రూపంతో రథముగా తీర్చి పాలపొంగుతో పాలపాయశంను తయారుచేసి నైవేద్యంగా శ్రీస్వామివారికి సమర్పించారు. తదుపరి శ్రీ సూర్యనారాయణస్వామివారి కృపలో భాగంగా విశేషంగా సూర్యనమస్కారములతో మ్రొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయంలో విశేషంగా వివిద వాహన సేవాకార్యక్రమాలలో కోలాటాల నృత్యముల నడుమ భక్తి ప్రపత్తుల నడుమ మహిళా భక్తులు ఆలయ ప్రాకారోత్సవ కార్యక్రమాలను నేత్రానందకరంగా చేపట్టారు. ఈక్రమంలోనే ఆలయ అర్చక బృందం శ్రీస్వామివార్లకు పాలపాయశాన్ని నైవేధ్యంగా సమర్పిస్తూ పూర్ణాహుతి గావించి భక్తాదులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎం.భాస్కరరంగయ్య,ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి,కార్యదర్శి పి.నారాయణ స్వామి, కోశాధికారి గుండాసుధాకర్‌గుప్త, ప్రసాద కమిటీ చైర్మెన్ జయంతి వెం

ఫేసియల్ అటెండెన్స్ రద్దు చేయాల్సిందే

నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు ఫేషియల్ అటెండెన్స్ తొలగించి పాత మస్టర్ పద్ధతిలోనే అటెండెన్స్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా, ఎస్ఈ నాగమోహన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఎపిఎఫ్ఆర్ఎస్‌ను నిరక్షరాస్యులైన మున్సిపల్ కార్మికులను ఫష్రియల్ అటెండెన్స్ వేయమనడం బుద్ధిలేని తనానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చిన విధంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తే అప్పుడు ఆలోచిస్తామన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణుగోపాల్, శివకృష్ణ, తిరుమలయ్య, సుజాత, రఫి, రామాంజినేయులు, దేవి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న రాయలసీమ విమోచన సమితి నేత వై.రాజశేఖర్‌రెడ్డి

ఎస్కేయూ, జనవరి 28 ప్రభాతవార్త

రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో సమావేశం నిర్వహించారు. రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. 1953 ఆంధ్ర రాష్ట్ర అవతరించినప్పుడు కర్నూలు రాజధానిగా శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని కేటాయించారు. కానీ ఆంధ్ర పాలకుల తెలివితేటలతో 3 సంవత్సరాలకే 1956లో ఏర్పడిన ఇప్పటి ఆంధ్రప్రదేశ్ తెలంగాణతో కలిపి ఒప్పందాన్ని తుంగలో తొక్కి మోసపూరితంగా హైదరాబాద్‌ని రాజధాని చేశారన్నారు. కానీ ఇప్పటి ఆంధ్రప్రదేశ్ 1956కి పూర్వం ఎలా ఉందో ఇప్పుడు అలాగే ఉంది కావున తిరిగి మా రాజధాని మాకి ఇవ్వాలని డిమాండ్ చేశ్శారు. రాజధాని ఇవ్వకుంటే హైకోర్టు కచ్చితంగా రాయలసీమకు చెందుతుంది. కావున పాలకులు నాయకుల రాయలసీమకు మరోసారి ద్రోహం చేయకుండా వెంటనే రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మైత్రేయ మురళీకృష్ణ, జ్ఞానేశ్వర్, కోటేశ్వరరావు, పాండు మోహన్, ఈశ్వర్ గుప్త, పిరుబాబు, గిరికుమార్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

హోం ఎనర్జీ ఆడిట్‌పై అవగాహన సదస్సు

అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

స్థానిక అనంతపురంలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం బిసిడిఇ సంయుక్త ఆధ్వర్యంలో హోం ఎనర్జీ ఆడిట్‌పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా ప్రొ.కె.నాగభూషణ రాజు, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్‌టెక్నాలజీ, డైరెక్టర్, సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్; ఎంటర్‌ప్రీన్యూర్‌షిఫ్ ఇంక్యూబేషన్ హాజరయ్యారు. ప్రొ ఫెసర్ కె.నాగభూషణ రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తాము వినియోగించే వివిధ రకాల శక్తి వనరుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ తమ పరిసర ప్రాంతాలలో శక్తి వనరుల ఆదాయ చేయడంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.మాలతి, మహేష్, మంజువాణి, జైనుబేగం, శ్రీధర్, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఎస్కేయూ, జనవరి 28 ప్రభాతవార్త

దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతికి సన్మాన కార్యక్రమానికి వచ్చిన దుప్పట్లను, మొక్కలను ఎన్ఎస్ఎస్, ఎస్ఎస్ఐ ఎస్కేయూనివర్సిటీ వారికి అందించగా వారు పేదలకు పంచినట్లు తెఇపారు. అందులో భాగంగా ఉదయం మడకశిర పెనుకొండ రహదారి పక్కన ఉన్నటువంటి తులసీధామ వృద్ధాశ్రమంలో ఉదయం కొన్ని బెడ్‌షీట్లను పంచడం జరిగింది. అలాగే తక్కిన వాటిని అనంతపుంర సరిహద్దులో ఉన్నటువంటి బుక్కరాయ సముద్రం దగ్గర ఉన్న బుడగ జంగాల కాలనీలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠాపుంర సదాశివరెడ్డితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారి సంబంధికులు సంప్రదించండి

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

చిన్నారి ఫైల్‌ఫోటో

ఒక చిన్నారి (8నెలలు), అనంతపురం శిశు గృహంలో సంరక్షణ కొరకై ఉంచడమైంది. కావున సంబంధిత తల్దిండ్రులు లేదా రక్త సంబంధీకులు కనబరిచిన అమ్మాయిని తీసుకొనుటకు తగిన ఆధారాలతో ప్రకటన ప్రచురించిన తేది నాటి నుంచి 30 రోజులలోపు దిగువ సంతకం దారును సంప్రదించవలెనని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి, మహిళా, శిశు అభివృద్ధి సంస్థ బియన్.శ్రీదేవి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అట్లు లేనిచో, దిగువకనబరిచిన అమ్మాయిని బాలల సంక్షేమ సమితి ద్వారా అనాథగా ప్రకటించి దత్తత నిబంధనలు-2022, బాలల న్యాయ చట్టం ప్రకారం అర్హులైన, దత్తత కోరు తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇవ్వబడునని తెలిపారు.

31న వాహనముల బహిరంగ వేలం

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

అనంతపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధజలో వివిధ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములలోపట్టుబడిన పలు వాహనాలను జనవరి 31న ఉదయం 10 గంటలకు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అనంతపురం ఆధ్వర్యంలో అనంతపురం సెబ్ స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం వేస్తున్నట్లు అనంతపురం సెబ్ పోలీస్ స్టేషన్ సిఐ రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు 3వేలరూపాయలు ధరావత్తు రుసుమును చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలియజేశారు.

ఏకసభ్య కమిషన్‌కు వాల్మీకి బోయ సంఘం నాయకులు వినతి

ఏక సభ్య కమిషన్ సభ్యులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకులను ఎస్టీ రిజర్వేషన్‌లోకి చేర్చే అంశంపై ఏకసభ్య కమిషన్ ఆనంద్‌శామ్యూల్ కుమార్‌ను శ్రీ సత్యసాయి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు సాంబశివ శనివారం అనంతపునరం కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకుల స్థితిగతులకు సంబంధించిన అంశాలపై నివేదికను అందజేశారు. ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వాల్మీకి బోయలపై వేసిన వన్‌మెన్ కమిషన్ ఆనంద్‌ని కలవడం జరనిగింది. అదే విధంగా 1975లో కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి, బోయ, వింత, బెరడా, నిషాద, వేద, తలారి, పలు రకాలుగా పిలవబడే బోయలను ఏఏ ప్రణాళిక ప్రకారం రాజ్యాంగ చట్ట పరిధిలో ఏ హక్కుల ప్రకారం 1991 కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలకు పునర్వదించబడే ఇలాంటి మరెన్నో వివరాలు ఆయనకు అందించడం జరిగింది.

రెవెన్యూ భవన్‌లో అధ్యయన సమావేశం

అనంతపురం అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త

ఏకసభ్య కమిటీ సభ్యులకు వినతిస్తున్న దృశ్యం

స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బోయ/ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఐ.ఆనంద్ శామ్యూల్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ సంబంధిత వర్గాల ప్రజలతో అధ్యయన సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కమిషన్ చైర్‌పర్సన్ ఆనంద్ శామ్యూల్ కుమార్, ఎంపి తలారి రంగయ్యలు సంబంధిత వర్గాల అభిప్రయాలు, ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సాధికార, సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నా దొర, సంబంధిత వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

శనిగలో పంట కోత ప్రయోగం

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

పంట కోత ప్రయోగాలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో శనివారం పప్పుశనగ పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. ఐదు మీటర్ల వ్యత్యాసంలో 1.370 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అనంతరం భాస్కర్ ఎరువుల కర్మాగారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎరువుల పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు పంపిస్తున్నామన్నారు. అనంతరం పత్తి పంటను పరనిశీలించి రైతులకు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది అఖిల, విఆర్ఎ నల్లప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

మండల పరిధిలోని గురుకుల గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాలెంటీర్లకుచెబితే దరఖాస్తు చేస్తారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూప్రభుత్వం మూడేళ్లలో మంజూరు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాటిపరిష్కారానికే సంక్షేమ పథకాలు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధయక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, గురుగుంట్ల అంజన్‌రెడ్డి, గ్రామ సర్పంచు వెంకటనారాయణ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మల కుమారి, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఎంఈఓ నరసింహరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమావతి పాల్గొన్నారు.

దుర్భరంగా ఉన్న వాల్మీకి జీవన ప్రమాణాలు

- ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు బిసి నాయకులు చంద్రాచర్ల హరి వినతి

అనంతపురం కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త

కమిషన్ సభ్యులకు వినతిపత్రం అందజేస్తున్న చంద్రాచర్ల హరి

ఒకే రాష్ట్రంలో రెండు రిజర్వేషన్ల కారణంగా మెట్ట ప్రాంతాల్లోని వాల్మీకి బోయలు జీవన ప్రమాణాలు తీవ్ర దుర్భర స్థితిలో ఉన్నాయి. కావున వాల్మీకి బోయలకుఎస్టీ జాబితా పునరుద్ధరించి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు చంద్రాచర్ల హరి అడ్వకేట్ కోరారు. శనివారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ శామ్యూల్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో వాల్మీకులు రాణించాలంటే విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ ఆర్థిక బలం ఎంతో అవసరం అన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒరిస్సా ప్రాంతాలలో కూడా బోయలను ఎస్టీలుగా పరిగణిస్తున్నారని, కావున ఆంధ్రప్రదేశ్‌లో కూడా మెట్ట ప్రాంతాల్లోనే తొమ్మిది జిల్లాల్లో నివశిస్తున్న వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేరిస్తే జగన్‌మోహన్‌రెడ్డికి వాల్మీకి తలారిలు జీవితాంతం రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు బడ్జెట్‌లో పెట్టకపోతే ఆందోళన చేస్తాం

- ఎపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాలు లాంటి సాధారణ పతకాలతో కలిపి చేశామని కాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులకు ప్రత్యేక చట్టం ఉన్నందున విధిగా దళిత, గిరిజనులకు నిధులు ఉపయోగించి ఖర్చు చేయాలని ఎపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్‌దాస్ శనివారం ఒక ప్రకటనల తెలిజేశారు. 2013 జనవరిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తెచ్చారు. సబ్‌ప్లాన్ నిధులు పరిష్కంగా జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి సంక్షేమం సుస్థిరాభివృద్ధికి కేటాయించి నిధులు ఖర్చు చేయాలని ఉద్దేశించి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంతెచ్చారన్నారు.

జిల్లా ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి రథసప్తమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు సుఖసంతోషాలతో ఈ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కళ్యాణోత్సవం, తదితర వేడుకలు జరిగే దేవాలయాలతోపాటు జిల్లాలో పురాతన సూర్య దేవాలయాలైన ఉరవకొండ మండలం బూదగవి, ఆమిద్యాల గుడుల వద్ద పటిష్ట బంధోబస్తు చేపట్టాలన్నారు. ఇప్పటికే ఆయా దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతోపాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా వేశారు. గస్తీ పెంచారు. మొబైల్ సెక్యురిటీ హ్యాండ్ హోల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేశారు. అంతేకాకుండా, జిల్లాలో రథోత్సవాలు, వేడుకలు జరిగే రాయంపల్లి, రంగసముద్రం, కళ్లెం, చిన్నపప్పూరు, తదితర దేవాలయాల వద్ద పోలీసులు బంధోబస్తు చేపట్టారు.

ముఖ్యమంత్రికి, డిజిపిలకు జిల్లా ఎస్పీ అభినందనలు, జిల్లా పోలీసులకు శుభాకాంక్షలు

అనంతపురం క్రైం, జనవరి 28 ప్రభాతవార్త

దేశంలోనే రాష్ట్ర పోలీసుశాఖను అగ్రస్థానంలో నిలిపిన సారథులైన రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డికి జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అభినందనలు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం, సమర్థత, నిజాయితీకి సంబంధించిన అంశాలపై ప్రైవేట్ ఏజెన్సీలతో నిర్వహించిన సర్వే నివేదికను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, రాష్ట్ర పోలీసు శాఖశ్రీకు గర్వకారణం అన్నారు. ఈ శుభ పరిణామం నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

డా.దిలీప్ కుమార్ బెహ్రాను సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక రుద్రం పేట బైపాస్‌లోగల బాలాజీ ఫార్మసీ కళాశాలలో శనివారం నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బి ఫార్మసీ, ఫార్మడి కోర్సులలో చేరిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల గురించి పలు అంశాలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియుఎ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసోషియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.దిలీప్ కుమార్ బెహ్రా హాజరయ్యారు. నూతన విద్యార్థులకు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఫార్మసిస్టులు దేవుళ్లతో సమానమని, ప్రజల ప్రాణాలు కాపాడడంలో ఫార్మసీస్టుల పాత్ర ముఖ్యమైందని, ఔషధ తయారీలో ఫార్మసిస్టుల కృషి చాలా ముఖ్యమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుపట్ల, సమాజం పట్ల అంకిత భావం కలిగి ఉండాలని సూచించారు. కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. కళాశాలలో కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులను సమాజ సేవకులుగా మలిచే విధంగా తమ కళాశాల ఉపాధ్యాయులు శ్రమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్, ప్రొఫెసర్ గీతావాని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభ్యున్నతే మా లక్ష్యం

- నీలూరు సర్పంచు ప్రమీలమ్మ

ఇంటింటికి కుళాయి పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచు ప్రమీలమ్మ

పామిడి, జనవరి 28 ప్రభాతవార్త

ప్రజాభ్యున్నతే మా లక్ష్యమని నీలూరు సర్పంచు ప్రమీలమ్మ పేర్కొన్నారు. జల జీవన్ పథకం కింద నీలూరు గ్రామపంచాయతీలో ఇంటింటికి మంచినీటి కుళాయిని అందించేందుకు చేపడుతున్న పనులకు శనివారం సర్పంచు ప్రమీలమ్మ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్వరాజ్యాన్ని సాధించాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రజాసంక్షేమం, గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ పరిదిలోని ప్రజలకు ఇంటింటికి కుళాయి ద్వార త్రాగునీటిని అందించేందుకు చేపట్టనున్న పనులకు ప్రభుత్వం రూ.9.48 లక్షల నిధులను మంజూరు చేయటం జరిగిందనిన్నారు. పనులను త్వరతగతిని పూర్తిచేసి కుళాయిల ప్రజలకు త్రాగునీటి సరఫరా చేస్తామని వెల్లడించారు. ఎంపిడిఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, వైసీపీ జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు హరినాథ్‌రెడ్డి, గ్రామస్థులు జయన్న, ధర్వేందర్‌రెడ్డి, నారాయణస్వామి, ఫీల్డు అసిస్టెంట్ నాగార్జున, వార్డు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ త్వరలోనే ప్రారంభం

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉపాధి కల్పించాలనే కల నెరవేరబోతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతపురం రూరల్ మండలం లోని ఆలమూరు జగనన్న కాలనీ సమీపంలోని తోపుదుర్తి మహిళా సహకార డెయిరీలో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10వేల మందికి ఉపాధి కల్పించే తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ కోసం రాప్తాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన భూమిని అడిగితే ఎమ్మెల్యే కాజేసేందుకేనని కొందరు మాట్లాడారు. సహకార డెయిరీలో సభ్యత్వం కోసం చెలి చిన డబ్బు ఆయా గ్రామ సంఘాల ఖాతాల్లో ఉన్నా.. ఆ డబ్బులు వాడుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడంటూ మాజీ మంత్రి పరిటాల సునీత, ఆమె కొడుకు తప్పుడు ప్రచారం చేశారు. బాధ్యత లేకుండా మాట్లాడారు. ఆలమూరు పక్కన జగనన్న లే అవుట్ సమీపంలో డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటిదాకా 17 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. ఎన్ని విమర్శలు వచ్చినా కేవలం నా నియోజకవర్గంలో అక్క చెల్లెమ్మల జీవితాలు బాగుండాలనే ఉద్దేశ్యంతో డెయిరీ ఏర్పాటు విషయంలో వెనక్కు తగ్గలేదన్నారు. రాష్ట్రంలో సహకార డెయిరీ వ్యవస్థను మళ్లీ జీవం పోసేలా రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో విస్తరిస్తాయి. జిల్లాలో పాడిపై ఆధారపడి జీవిస్తున్న మహిళా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సహకార డెయిరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మా కుటుంబ సభ్యులంతా బాధ్యతగా తీసుకుని శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. సభ్యులంతా బాధ్యతగా తీసుకోవాలన్నారు. తోపుదుర్తి సహకార డెయిరీ చైర్మన్ తోపుదుర్తి నయనతారెడ్డి మ ఆట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటు విషయంలో గత నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అతి త్వరలోనే ప్రారంభం కానుంది. భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలకు గట్టుబాటు ధర కల్పించడంతోపాటు పాడి రైతులందరూ బాగపడాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే తోపుదుర్తి సహకార డెయిరీకి శ్రీకారం చుట్టారన్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని సంకల్పంతో డెయిరీని ప్రారంభిస్తున్నారన్నారు. డిఆర్‌డిఏపిడి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సహకార డెయిరీ ఏర్పాటుతో మహిళా రైతులు లాభాలబాటలో పయనిస్తారన్నారు. కరోనా మహమ్మారికారణంగా తోపుదుర్తి సహకార డెయిరీ నిర్మాణం కాస్త ఆలస్యమైందన్నారు. ఇప్పటి దాకా 95 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో అతి పెద్ద డెయిరీ ఇదేనన్నారు. ఎమ్మెల్యే దూరదృష్టితో ఆలోచించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఉపాధి కోసం డెయిరీ ఏర్పాటు చేస్తున్నారన్నారు.

రైల్వే స్టేషన్‌లో సదుపాయాలు నిల్

- ఒకే లిఫ్ట్‌తో వందలాది మంది ప్రయాణికుల ఇబ్బందులు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం కల్చరల్, జనవరి 28 ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు సరైన సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్టేషన్ మాస్టర్ ప్రసాద్‌కు ఆ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్‌లో నాలుగు ప్లాట్ ఫారాలు ఉన్నాయని అయితే ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫాంలో ఒకే లిఫ్ట్ ఉండటంతో ప్రయాణికులు 2, 3, 4 ప్లాట్‌ఫారంలకు తమ లగేజ్‌తో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఒకటవ ప్లాట్‌ఫాం నుంచి రెండవ, మూడవ, నాల్గవ ప్లాట్‌ఫారాలకు అదనంగా మరో లిఫ్ట్, ఎక్సలేటర్ లేక పోవడంతో అస్వస్థతగా ఉన్న రోగులు, ప్రయాణికులకు ఆ ప్రాంతాలకు వెళ్లాలన్నా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు తాగునీరు, మరుగుదొడ్లు లేనందు వల్ల ప్రయాణికుల స్టేషన్ బయటికి వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, లింగమయ్య, రమణ, నగర కార్యదర్శి అల్లిపీరా, నాయకులు వన్నారెడ్డి, చిత్రచేడు రామాంజినేయులు, ప్రభాకర్ నాగప్ప, వెంకటరాముడు పాల్

04ATP13_04ATP13.qxd 28-01-2023 PM 10:43 Page 1

శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయానికి ప్రముఖుల తాకిడి

-పూజల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ నేతలు వై.మధుసూదన్‌రెడ్డి, వై.భీమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీమణి వై.భువనేశ్వరి, జెడ్పీ సీ.ఈ.ఓ కె.భాస్కర్‌రెడ్డి

బూదగవి శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయంలో జరిగిన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

హోమ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయాన్ని రథసప్తమి పర్వదినం సందర్భంగా శనివారం ప్రముఖులు దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.భీమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి దంపతులు ఆలయానికి చేరుకొగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య, సర్పంచ్ లక్ష్మిదేవి, గ్రామ పెద్దలు వారికి మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. తొలుత స్వామివారిని దర్శించుకొన్నవారు అభిషేక, హోమ కార్యక్రమాల్లో పాల్గొనగా ఆలయ కమిటీ వారిని షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేసింది. కాగా ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉరవకొండ సర్పంచ్ యం.లలితమ్మ తదితరులు స్వామివారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. ఉదయం మొదలు రాత్రి వరకు ఆలయానికి పెద్దఎత్తున భక్తులు రావడంతో కిటకిటలాడుతూ కనిపించింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీ యం.నరసింహులు, యం.అశోక్‌కుమార్, ధనుంజయ, భీమేష్‌బాబు, వడ్డే ఆంజినేయులు, మూలగిరిపల్లి ఓబన్న, చిరంజీవి, మహేంద్రగౌడ్, ఏకాంత్, జయ, తిమ్మప్ప, అఖిల్, శ్రీకాంత్, నవీన్, మంజు తదితరులు పాల్గొన్నారు.

పేదవారి ఆరోగ్యం అంటే జగనన్నకు ప్రత్యేకమైన శ్రద్ధ

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

శింగనమల, జనవరి 28 ప్రభాతవార్త

నిత్యం పేద వారి కోసమే జగనన్న ఆలోచిస్తూ ఉంటారని, పేదవారి ఆరోగ్యం అంటే జగనన్నకు ప్రత్యేక శ్రద్ధ అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 30 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద వారి ఆరోగ్యం పట్ల జగనన్న నిరంతరం తపిస్తూ ఉంటారని, సాధ్యమైనంత వరకు ఆరోగ్యశ్రీలో పేదవారికి ఆరోగ్య సేవలు అందుతున్నాయన్నారు. అనంతకు మించి ఖర్చు అయితే మాత్రం జగనన్న సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకుంటే జగనన్న అందిస్తున్నారన్నారు. కేవలం 9 మందికి 30,90,000 ఆసుపత్రి ఫీజులు నేడు చెల్లించారన్నారు. రాష్ట్ర మంతా చూసుకుంటే కొన్ని కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి పేద వారి ఆరోగ్యం కోసం జగనన్న మంజూరు చేస్తున్నారన్నారు. చాలా గ్రామాల్లో ఆరోగ్య సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారని, 24 గంటలూ వైద్య శాలలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. చిన్నచిన్న రోగాలకు టౌన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా జీ వితంలో ఇన్ని లక్షలు ఖర్చు పెట్టి ఆపరేషన్ చేయించుకోలేమని ఈ రోజు ప్రాణాలతో బ్రతికున్నామంటే అది జగనన్న దయే అని తెలిపారు.

తాడిపత్రి నియోజకవర్గంలో మళ్లీ గెలుపు నాదే

-మూడవరోజు పాదయాత్రలో అదే జోరు..అదే హుషారు

-ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎమ్మెల్యేకు తిలకం దిద్దుతున్న దృశ్యం, ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, పెద్దవడుగూరు, జనవరి 28 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గాన్ని సంక్షేమం, అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమయాత్ర శనివారం మూడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని లక్షంపల్లి నుండి పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముప్పాలగుత్తిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చేస్తున్న పాదయాత్ర చూసి ఓర్వలేక జె.సి సోదరులు కరపత్రాలు విడుదల చేశారని, జె.సి సోదరులు ప్రజలకు మంచి చేసి వుంటే ప్రజలు నీకెందుకు పట్టం కట్టలేదంటూ జె.సి సోదరులను ఎద్దేవా చేశారు. పెద్దవడుగూరు మండలంలో రెండుమార్లు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. తాము పెద్దవడుగూరులో సాగునీరు వదిలింది లేనిది తెలుసుకోవాలంటే జె.సి ప్రభాకర్‌రెడ్డి పెద్దవడుగూరు ప్రజలను అడిగితే తెలిసిపోతుంది కదా ఇలాంటి కరపత్రాలు విడుదల చేయడం వల్ల లాభం లేదన్నారు. మళ్లీ ప్రజలు నిన్ను ఓడించి బుద్ధి చెబుతారని మా ప్రభుత్వం మంచి చేసిందా చేయలేదా తెలుసుకోవాలంటే పోలీసుస్టేషన్ సరి 8ల్‌లో బహిరంగసభ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బహిరంగసభ అనంతరం ముప్పాలగుత్తి నుండి తిరిగి పాదయాత్ర చేపట్టారు. బూర్నాకుంట వద్ద పెద్దఎత్తున మహిళలు ఎమ్మెల్యే పెద్దారెడ్డికి పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. బూర్నాకుంట గ్రామంలో నీలూరు నాగరాజు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో తాడిపత్రి మార్కెట్‌యార్డుచైర్మన్ హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ శరభారెడ్డి, జిల్లా అధికారప్రతినిధి పాశం రంగస్వామి, పార్లమెంట్‌యూత్ ప్రధాన కార్యదర్శి లక్కు రామచంద్రారెడ్డి, జెడ్‌పిటిసి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు యాపార్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చితంబరరెడ్డి, బిసి నాయకులు వెంకటస్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, మధురెడ్డి, పూల సాంబశివుడు, లక్షంపల్లి రాంభూపాల్‌రెడ్డి, హరి, పుట్లూరు సూర్యనారాయణరెడ్డి, యువనాయకులు గూడూరు అజయ్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీఖాద్రీశుని రథసప్తమి వేడుకలు

కదిరి టౌన్, జనవరి 28 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమద్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి రథసప్తమి వేడుకలను శనివారం ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారికి ఉదయం 6గంటలకు నిత్య కైంకర్యములు, అస్థాన పూజలుపూర్తయిన పిమ్మట స్వామివారిని విశేష పుష్పాలంకరణలతో సూర్యప్రభ వాహనంపై ఆశీనులను గావించారు. అనంతరం తిరుమాడ వీధులలో శ్రీహరి వివహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు అశ్వర్థనారాయణశెట్టి, రవీంద్రారెడ్డి, వేణుగోపాల్, ప్రధాన అర్చకులు అంచనాచార్యులు, నరసింహాచార్యులతో పాటు ఉభయ గారులు పాల్గొన్నారు.

రథ సప్తమి సందర్భంగా సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

వివాహ నిశ్చితార్థంకు హాజరైన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



వివాహ నిశ్చితార్థ కార్యక్రమంకు హాజరైన ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని రాయంపల్లి క్రాస్‌లో 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సత్యం కన్వెన్షన్ హాల్‌లో శనివారం లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందు కుమార్తె డాక్టర్ నీరజతో అనంతపురంకు చెందిన దామినేని నాగేంద్రప్రసాద్‌బాబు తనయుడు డాక్టర్ రవితేజకు జరిగిన వివాహ నిశ్చితార్థం కార్యక్రమానికి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కాబోయే దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బోదపాటి గోవిందు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను ఘనంగా సత్కరించారు.

సీతారామ దేవస్థానంని ప్రారంభించిన ఎమ్మెల్యే



సీతారామ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జనవరి 28 ప్రభాతవార్త :

పట్టణంలోని సైదాపురం హరిజనవాడలో శనివారం నూతనంగా నిర్మించిన సీతారామ దేవస్థానంను కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించి రూ.50వేలు విరాళం అందించిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళీ, సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన జడ్జి, ఎస్పీలు

జడ్జిలకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం క్రైం, జనవరి 28 ప్రభాతవార్త : అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు వ్యక్తిగత పనుల నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిలు ప్రవీణ్‌కుమార్, బి.శ్యాం సుందర్, జిల్లా జడ్జి జి.శ్రీనివాస్, జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

కాంగ్రెస్‌కు పునర్‌వైభవం తథ్యం

- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో

ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం వస్తుందని, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందన్న నమ్మకం కలుగుతోందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్, రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇండియా టుడే-సి ఓటర్స్ సర్వే ఇందుకు ఉదాహరణ అని తులసిరెడ్డి అన్నారు. 2019లో జరిగిన గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 52 సీట్లు మాత్రమే వచ్చాయి. కానీ ఇండియా టుడే-సీ ఓటర్స్ మూడ్ ఆఫ్ ది నేషన్ తాజా సర్వే అంచనా ప్రకారం ఇప్పటికిప్పుడు లోక్ సభ ఎన్నికలు జరనిగితే కాంగ్రెస్ పార్టీకి 191 సీట్లు వస్తాయని తేలిందన్నారు. అంటే గత ఎన్నికల కంటే 139 లోక్ సభ సీట్లు పెరుగుతాయన్న మాట. దీన్ని బట్టి దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి భారీగా పుంజుకున్నట్లు అర్థమవుతోందని తులసిరెడ్డి అన్నారు. బిజెపి పాలనతో ప్రజలు విసిగిపోయారని, నిరుద్యోగం విళయ తాండవం చేస్తోందని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఎరువులు నిత్యావసరసరుకుల ధరలు, సామాన్యుడినికి అందుబాటులో లేవన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు బిజెపి పట్ల మరింత వ్యతిరేకత, అసంతృప్తి పెరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుని దాదాపు 300 లోక్ సభ సీట్లు గెలుచుకుని కేంద్రంలో అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని, జగన్‌పాలనలో రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక ఆంధ్రప్రదేశ్‌గా అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా తయారైందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగితే వైకాపా ఓడిపోవడం తథ్యమని జగన్‌కు అర్థమైందని, అందువల్లనే ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజలు గొంతెత్తకుండా అప్రజాస్వామిక, నియంతృత్వ చీకటి జీవో నెంబర్ 1ను జారీ చేశారన్నారు. ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని ఐ-పాక్ సర్వేలో ప్రస్తుతమున్న 25 మంది మంత్రుల్లో 20 మంది ఓడిపోతారని, మాజీ మంత్రులు 13 మందిలో 11 మంది ఓడిపోతారని తేలడం గమనార్హం. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా అమలు కావాలని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు కావాలని, పోలవరం పూర్తి కావాలని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంటు తదితర విభజన చట్టంలోని అంశాలు అమలు కావాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. వీటిని సాధించే శక్తి ప్రాంతీయ పార్టీలకు లేదని, ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాధించగలదని ప్రజలు నమ్ముతున్నారన్నారు. కాబట్టి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్న నమ్మకాన్ని తులసిరెడ్డి వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ దాదాఖలందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం రూరల్,జనవరి28ప్రభాతవార్త: రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, వైకాపా నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్న యా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 2019 ఎన్నికల సమయంలో ప్రజలకు వైస్ జగన్‌మోహన్ ఇచ్చిన ప్రతి హామీన్ని అమలు చేసి ప్రజలందరికి సువర్ణ పాలన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టిడిపి,బిజెపి,సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీలు అనవసర ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లె ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలోసీనియర్ నాయకులు ఆలమూరు శ్రీనివా సరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడిమధన్ మోహన్‌రెడ్డి, జడ్పటిసిచంద్రకుమార్, వైఎస్ఎంపిపిబాలాజీ, ఉపసర్పంచ్‌నరేంద్రరెడ్డి, ఎంపిటిసిలు మహబూబ్‌బీ, ఓంప్రకాష్‌రెడ్డి,రాయణమ్మ,మహిళానాయకురాలుకృష్ణవేణీ,,వైకాపానాయకులుఎంఎస్ఎస్‌సాధిక్,పురుషోత్తం,లక్ష్మినారాయణ,సంజీవులు,పద్మావతి,గొవిందరెడ్డి,నాగరాజు ,ఓబుళపతి,వెంకటరాముడు,అధికారులు ఏఓవెంకటచలవతి,శ్రీవానులురెడ్డి,అంజినేయులు,మనోజ్, పంచాయితీకార్యదర్శినరసింహారెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయసిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోకకళ్యాణార్థం ఘనంగా శ్రీ నెట్టికంటుని సన్నిధిలో రథసప్తమి వేడుకలు

- వైభవంగా గరుడవాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల ప్రాకారోత్సవం



శ్రీసూర్యనారాయణస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, గరుడవాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల ప్రాకారోత్సవ దృశ్యం.

గుంతకల్లు, జనవరి 28 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం మాఘశుద్ధ సప్తమి సకల జగత్తుకి ప్రత్యక్ష సంభూతుడైన శ్రీ సూర్య నారాయణస్వామి వారి జన్మనక్షత్రంను పురస్కరించుకుని లోకకళ్యాణార్థం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ,హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టుల సూచనల ఆదేశాల మేరకు లోకకళ్యాణార ం ఉదయం ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చక, వేదపండితుల బృందం సంయుక్తంగా రథసప్తమి వేడుకలను వైధికంగా చేపటారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానఅర్చకుడు గరుడాచార్యులు నేతృత్వంలో వేదపండితులు రామకృష్ణావధాని,అనంతపద్మనాభశర్మ తదితర అర్చక బృందం ఆలయ మండపంలో శాస్త్రోక్తంగా శ్రీ ఆదిసూర్యనారాయణస్వామి వారి యంత్ర ఆవాహన,ఆరాధనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈక్రమంలోనే వారు రథసప్తమిని పురస్కరి ంచుకుని ప్రత్యేకంగా ఆవుపాలను పొంగించి (పాల పొంగుళ్లు)తో పాటు ప్రత్యేకంగా ఆవుపాలు, ఆవునెయ్యి,బెల్లం,బియ్యంల మిశ్రమంతో పొంగలి పాయశాన్ని తయారుచేసి శ్రీస్వామివారికి నివేదన గావించారు. తదుపరి శ్రీస్వామివారి పూజాకార్యక్రమంలో భాగంగా వేదపండితులు, అర్చకులు,ఆలయ అధికారులు,ఉద్యోగ సిబ్బందితో పాటు భక్తులు సామూహికంగా 12మార్లు సాస్టాంగ సూర్యనమస్కారముల నిర్వహణలతో తమతమ మ్రొక్కులను తీర్చుకున్నారు.

అనంతరం వారు ప్రత్యేక పల్లకిలో గరుడవాహనంపై శ్రీ సీతారామ చంద్ర లక్ష్మణ స్వామివార్ల ఉత్సవమూర్తులను ఉపస్థితింపచేసి వైభవంగా దేవాలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రసాదరూపేణ పాలపొంగలితో పాటు పులిహోరను శ్రీవారి ప్రసాదంగా భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

మొదటి పేజి తరువాయి..... కుటుంబ నేపథ్యం... మా స్వస్థలం తిరుపతి. నాన్న ధర్మారావు రైల్వే ఉద్యోగి. అమ్మ ప్రమీల గృహిణి. ముగ్గురు సంతానంలో నేను మొదటిదాన్ని. చెల్లెల్లు ఎస్‌బీఐ మేనేజర్. తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.

విద్యాభ్యాసం... నేను తిరుపతిలోని కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి వరకు, శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్, ఎస్వీ అగ్రికల్చర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాను. డిగ్రీలో మంచి ఉత్తీర్ణత సాధించినందుకు ప్రభుత్వం గుర్తించి వ్యవసాయ శాఖలో ఏఓగా ఉద్యోగం కల్పించింది. అప్పుడు అనంతపురం జిల్లా ఆత్మకూరు మండల వ్యవసాయాధికారిగా ఆరు నెలలపాటు పని చేశాను. ఆ తర్వాత చెన్నైలోని నేషనల్ యూనివర్సిటీ బిజినెస్ కళాశాలలో ఎంబీఏ పూర్తి చేశాను.

ఉద్యోగ ప్రస్థానమిలా...సివిల్స్ సాధించాలనేది అమ్మానాన్న కోరిక. అధికారి హోదాలో ఉంటే ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుందని చెప్పేవారు. వారి కోరిక మేరకు హైదరాబాద్‌లోని ఆర్‌సీ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్నాను. ఆ క్రమంలో గ్రూప్-1 నోటిఫికేషన్ రావడంతో దరఖాస్తు చేశాను. అందులో ఎంపిక కావడంతో గుంటూరు జిల్లాలో రాష్ట్ర పన్నుల శాఖ అధికారి (సీటీఓ)గా తొలి పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత పశ్చిమగోదావరి జిల్లాలో రెండేళ్లు పనిచేశాను. 2017లో డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి లభించింది. 2020 డిసెంబర్‌లో జాయింట్ కమిషనర్‌గా పదోన్నతిపై అనంతపురం జిల్లాకు వచ్చాను. నన్ను స్ఫూర్తిగా తీసుకుని చెల్లెలు ఉద్యోగ ప్రయత్నం చేసింది. తొలి ప్రయత్నంలోనే ఎస్‌బీఐలో ఉద్యోగం సాధించింది.

అవార్డులు... ఇప్పటి వరకు నేను మూడు అవార్డులు అందుకున్నాను. ఉత్తమ సీటీఓగా, ఉత్తమ డిప్యూటీ కమిషనర్‌గా, ఉత్తమ జాయింట్ కమిషనర్‌గా అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉంది. నేను ఎక్కడ పనిచేసినా తోటి ఉద్యోగులను సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తిస్తున్నా. సమష్టి కృషితోనే ఉత్తమ సేవలు అందిస్తున్నా. అవార్డులు రావడం వెనుక మా శాఖలోని అందరి కృషి ఉంది.

వైవాహిక జీవితం... నాకు 2011లో వివాహమైంది. మా ఆయన బ్యాంకు ఉద్యోగి. కర్నూలులో పని చేస్తున్నారు. మాకు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి సంతానం. భర్త, అమ్మ, నాన్న ప్రోత్సాహంతో నేను ఉద్యోగాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నాను.

కష్టపడితేనే భవిష్యత్తు... ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలు బాగా చదువుకోవాలి. మంచి ఉద్యోగం సాధించాలి అని కోరుకుంటారు. వారు కష్టపడుతూ.. మనకు ఆ కష్టం విలువ తెలియకుండా చదివిస్తారు. పిల్లలు బాగా చదువుకుని రాణించినప్పుడే ఆ తల్లిదండ్రులకు సార్థకత. చదువు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం కోసం ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించాలి. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఒక లక్ష్యం నిర్దేశించుకుని ముందుకెళ్లాలి. ఓటమి విజయానికి మెట్టు. ఒకసారి ఉద్యోగం రాలేదని నిరాశ చెందరాదు. ఉన్నత స్థానాల్లోకి చేరిన వారి గురించి తెలుసుకోండి.. వారు ఎలా ఆ స్థాయికి చేరుకున్నారో.. ఆ విధంగా మనం ఎందుకు చేయకూడదు అని ప్రశ్నించుకోండి. ప్రయత్నిస్తే ఉద్యోగం వచ్చి తీరుతుంది. ఆ తర్వాత తల్లిదండ్రులను, కుటుంబాన్ని చక్కగా చూసుకోవచ్చు.

అనాథల సేవలో... బర్త్‌డే, ఇతర సందర్భాల్లో దుబారా ఖర్చులకు పోకుండా అనాథలకు సేవ చేయాలని అనుకున్నా. అందుకే అవకాశమున్నప్పుడల్లా అనాథాశ్రమానికి వెళ్లి నిత్యావసర సరుకులు అందజేస్తా. అంధుల ఆశ్రమంలోనూ పండ్లు పంచుతాము. అనాథలు కడుపు నిండా భోజనం చేసినప్పుడు కలిగే తృప్తి మరచిపోలేనిది.

పురాతన నాణేల సేకరణకు జాతీయ ఉత్తమ అవార్డు

ఇండియా స్టార్ రిపబ్లిక్ అవార్డు 2023కు ఎంపికైన విష్ణుభగవాన్